# మనం వరంగల్
## ఉమ్మడి జిల్లా అనుబంధం

మంగళవారం, అక్టోబర్ 3, 2023 | పేజీలు :




### గాంధీజీ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించిన

# చీఫ్ విప్, మేయర్, కమిషనర్

**వరంగల్, అక్టోబర్ 2, మనం న్యూస్ :** గాంధీ జయంతిని పురస్కరించుకొని సోమవారం గ్రేటర్ వరంగల్ పరిధిలోని 29 వ డివిజన్ రామన్నపేట గాంధీ కూడలిలో కొత్తగా ఏర్పాటు చేసుకున్న గాంధీజీ కాంస్య విగ్రహాన్ని నగర మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా లతో కలసి చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల్సన్ మండేలా నల్లజాతి ప్రజల పోరాటాలకు గాంధేయవాదమే ఆదర్శంగా నిలిచిందని అన్నారని, గాంధీని ఎంతగానో ఆరాధించిన నెల్సన్ మండేలా గాంధీజీ గురించి గొప్ప విషయాలు చెప్పారని ఆయన అన్నారు. భారతదేశంలో ఉన్న గాంధీ విగ్రహాల కన్నా ఎక్కువగా అమెరికా ఇతర పాశ్చాత్య దేశాలలో ఉన్నాయన్నారు. గాంధీజీ వారసులుగా, భారతదేశ పౌరులుగా ఉన్నందుకు మనం గర్వపడాలన్నారు. ఆనాటి ఉద్యమ నేత నేటి ముఖ్యమంత్రి కేసీఆర్ గాంధేయ మార్గంలో అహింస ద్వారా శాంతియుతంగా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, అంబేద్కర్ ఆలోచన విధానాన్ని అనుసరిస్తూ బడుగు బలహీన వర్గాల వారికి ఎన్నో వినూత్న అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ప్రగతిలో దేశంలోనే రాష్ట్రాన్ని అగ్రభాగానా నిలుపుతున్నారని తెలిపారు. నగర అభివృద్ధి కోసం తన సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ ......

రామన్నపేటలో 60 ఏళ్ల క్రితం గల గాంధీజీ విగ్రహం స్థానంలో అతి తక్కువ సమయంలో గాంధీజీ కాంస్య విగ్రహం ఏర్పాటుకు రాత్రింబవళ్లు కృషి చేసిన మున్సిపల్ కమిషనర్, బల్దియా అదికారు లకు సిబ్బందికి అభినందించారు. స్వాతంత్రం సాధించిన వెంటనే ఆనాడు రామన్నపేట లో గాంధీజీ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకొన్న ఆనాటి ప్రముఖులకు నివాళులు, ధన్యవాదాలు తెలియజేశారు. గాంధీజీ ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పల్లె, పట్టణ ప్రగతి కార్యక్రమాల ద్వారా గ్రామాల, పట్టణాల సంపూర్ణ అభివృద్ధి జరిగి ప్రగతి పథంలో ముందుకు దూసుకెళు న్నారు అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్, రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ లు వరంగల్ నగరంపై ప్రత్యేక శ్రద్ధ చూపి పలు పథకాల క్రింద విరివిగా నిధులు మంజూరు చేయడం వల్ల గ్రేటర్ వరంగల్ సమగ్ర అభివృద్ధి జరుగుతున్నదని, వైకుంఠధామలు, పార్కుల ఏర్పాటు, ప్రజలకు మౌలిక సౌకర్యాలైన రోడ్లు, డ్రైనేజ్ లు తదితర ఏర్పాటు చేయడంతో పాటు నగర సుందరికారణ చేపట్టడం జరుగుతున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి, హార్టికల్చర్ అధికారి రమేష్, ఈఈ రాజయ్య, టిపిఓ రాజేష్, డిఈ రవి కుమార్, వద్నాల నరేందర్, ఉప్పలయ్యా, సుదర్శన్, పెద్దులు, మర్రి రవి కూడా బల్దియా అధికారులు, పూజారి కుమార స్వామి, సదాత్, షఫీ, నాగరాజు, తల్లపల్లి రమేష్, శ్రీరాములు సురేష్, శ్రీనాథ్, రాచర్ల జగన్, హరి, రుద్ర శ్రీను, క్రాంతి, అంగన్వాడీ టీచర్లు ఆశ వర్కర్లు, మెప్మా ఆర్‌పి లు స్థానిక ప్రజలు, మహిళలకు తదితరులు పాల్గొన్నారు.

### మహాత్మా గాంధీ సిద్ధాంతాలు

# ఎప్పటికి అనుసరణీయం

**-జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య**






**వరంగల్, అక్టోబర్ 2, మనం ప్రతినిధి :** మహాత్మా గాంధీ సత్యాగ్రహం-అహింస సిద్ధాంతాలు ఎప్పటికీ అనుసరణీయమని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అన్నారు. సోమవారం మహాత్మ గాంధీ 154 వ జయంతిని పురస్కరించుకొని వరంగల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు అశ్విని తానాజీ వాకాడే, ఆర్డీఓ వాసు చంద్ర తో కలిసి జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మానవాళికి గొప్ప సందేశం, మార్గాన్ని చూపించిన గొప్ప వ్యక్తి మహాత్మా గాంధీ అని అన్నారు. భారత స్వతంత్ర సంగ్రామంలో పాలుపంచుకుంటున్న నేతలందరినీ ఒక తాటిపైకి తీసుకువచ్చి తన ప్రసంగాల ద్వారా భారతదేశ స్వాతంత్ర ఆవశ్యకతను తెలియచేసి దేశంలోని ప్రజలందరినీ స్వాతంత్ర సంగ్రామంలో భాగస్వాము లను చేసి తన అహింస, సత్యాగ్రహం అనే సిద్ధాంతా లతో రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యం అధిప తులతో శాంతియుతంగా పోరాటం సాగించి దేశ స్వాతంత్రం సాధనలో ప్రధాన పాత్ర పోషించిన మహాత్మా గాంధీ భారతదేశ ప్రజల గుండెలలో చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. యువత గాంధీజీ బాటలో నడిచి ప్రపంచ శాంతికి కృషి చేయాలని అన్నారు. అలాగే మహాత్మాగాంధీ స్ఫూర్తితో గ్రామాలు సంపూర్ణంగా అభివృద్ధి చెందేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనేక అభివృద్ధి, సంక్షేమ ఫలాలు సక్రమంగా ప్రజలకు అందించేందుకు అధికారులంతా కృషిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ శ్రీకాంత్, కలెక్టర్ కార్యాలయ సూపరింటెండెంట్లు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### నేను ఎప్పుడు తప్పు చేయలేదు

# నాపై ఎలాంటి కేసులు లేవు

**-నియోజకవర్గ ప్రజలను తల దించుకునేలా చేయను**

**-కాంగ్రెస్, బీజేపీ మాటలు నమ్మి మోసపోవద్దు.**

**-అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తా..**

**-ఎమ్మెల్సీ, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం**



**లింగాల ఘనపురం, అక్టోబర్ 2, మనం న్యూస్ :** నా రాజకీయ ప్రస్థానంలో నేను ఎప్పుడు ఏలాంటి తప్పులు, అవినీతి, అక్రమాలకు పాల్పడలేదని నాపై ఏలాంటి కేసులు కూడా లేవని ప్రజలు అందరించి గెలిపిస్తే అభివృద్ధి చేస్తా అని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్మెల్సీ కడియం శ్రీహరి -మిగతా 2లో

### బాపూజీ విగ్రహానికి పూలమాల వేసి

# నివాళులర్పించిన మేయర్, కమిషనర్



**జిడబ్ల్యుఎంసీ, అక్టోబర్ 2, మనం న్యూస్ :** గాంధీ జయంతిని పురస్కరించుకొని సోమవారం ఉదయం బల్దియ ప్రధాన కార్యాలయంలో గల బాపూజీ విగ్రహానికి గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా, ఉపమేయర్ రిజ్వాన షమిమ్ మసూద్, వింగ్ అధికారులు సిబ్బంది తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

**జాతి గర్వించదగ్గ నేత బాపూజీ : మేయర్ గుండు సుధారాణి**

**బాపూజీకి నివాళి అర్పించిన మేయర్, కమిషనర్, ఉప మేయర్....**

జాతి గర్వించదగ్గ నేత బాపూజీ అని బల్దియా మేయర్ గుండు సుధారాణి అన్నారు. సోమవారం మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని బల్దియా ప్రధాన కార్యాలయ ఆవరణలో గల మహాత్ముని విగ్రహానికి మేయర్, కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా, ఉపమేయర్ రిజ్వాన షమిమ్ మసూద్, పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడు తూ అహింస అనే ఆయుధం ద్వారా దేశానికి స్వాతంత్ర్యం సాధించి -మిగతా 2లో

## అభివృద్ధిలో అగ్రభాగాన వర్ధన్నపేట నియోజకవర్గం

**-డివిజన్లలో శరవేగంగా అభివృద్ధి పనుల నిర్మాణాలు**
**-పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు,**
**-ప్రారంభోత్సవాలు చేసిన ఎమ్మెల్యే అరూరి**



**వరంగల్, అక్టోబర్ 2, మనం ప్రతినిధి :** వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోనీ డివిజన్ల అభివృద్ధికి అధిక మొత్తంలో నిధులు కేటాయిస్తున్నట్లు బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ తెలిపారు. గ్రేటర్ వరంగల్ 46, 64 వ డివిజన్ పరిధిలోని మడికొండ, టేకులగూడెంతో పాటు పలు కాలనీలో 13 కోట్ల 25 లక్షల రూపాయలతో నిర్మించనున్న సిసి రోడ్లు, సైడ్ డ్రైన్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే అరూరి రమేష్ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని విలీన గ్రామాలు, కాలనీల అభివృద్ధికి అధిక మొత్తంలో నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే కాకుండా ప్రతీ గడపకు సంక్షేమ పథకాలను అందించేందుకు కృషి చేస్తున్నాని పేర్కొన్నారు. అభివృద్ధి విషయంలో ఎక్కడా వెనకడుగు వేయకుండా ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే ధ్యేయంగా పని చేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగే విధంగా ప్రజా సంక్షేమ కార్యక్రమాలను మన ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తూ దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు, డివిజన్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



### హాకీ గ్రౌండ్ ఏర్పాటు కోసం

## ఎమ్మెల్యే అరూరికి వినతి



**వరంగల్ రూరల్, అక్టోబర్ 2, మనం న్యూస్ :** వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలో హాకీ క్రీడా మైదానం ఏర్పాటు కోసం చొరవ తీసుకోవాలని కోరుతూ వరంగల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్, వరంగల్ జిల్లా హాకీ అసోసియేషన్ అధ్యక్షులు అరూరి విశాల్ వరంగల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అరూరి రమేష్ ని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా హాకీ అసోసియేషన్ కార్యదర్శి హుస్సేన్, సీనియర్ క్రీడాకారుడు సుధాకర్, సలాం, సతీష్, అబ్దుల్లా బండారి నాథ్, విజయ్, రాజేందర్ ఎజాస్, నాగరాజు, అన్వర్, రమణ తదితరులు పాల్గొన్నారు.

# యువత సన్మార్గంలో నడవాలి

**-బిషపమ్మ రెవరెండ్ డాక్టర్ ప్రిస్కిల్లా రూబెన్ మార్క్**



**చెన్నారావుపేట, అక్టోబర్ 2, మనం న్యూస్ :** యువత సన్మార్గంలో నడిచినప్పుడు దేశం అభివృద్ధి చెందుతుందని కరీంనగర్ అధ్యక్ష మండల బిషపమ్మ రెవరెండ్ డాక్టర్ ప్రిస్కిల్లా రూబెన్ మార్క్ అన్నారు. మండల కేంద్రంలోని సిఎస్ఐ చర్చిలో వరంగల్ గ్రూప్ యూత్ రిట్రీట్, కాంపిటీషన్ ప్రోగ్రాం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, ఆధ్యాత్మిక చింతనలో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ గ్రూప్ చైర్మన్ రెవరెండ్ అర్ సుప్రియ సర్వేష్, ప్రొఫెసర్ రెవరెండ్ కృపా విక్టర్ పాల్, పాస్టేట్ చైర్మన్ రెవరెండ్ సహోదర్, వరంగల్ గ్రూప్ సెక్రెటరీ ఆకుల అశోక్ గౌడ్, వరంగల్ గ్రూప్ యూత్ సెక్రెటరీ టి అషేర్, పాస్టేట్ సెక్రెటరీ గోపు శ్రీనివాస్ రెడ్డి, యూత్ సెక్రెటరీ గట్ల హానోక్, ట్రెజరర్ సెంకేశి రంజిత్, ప్రభాకర్, మర్రి రమేష్, గట్ల గౌతమ్, గాండ్ల అరుణ్, ప్రణయ్, ఉదయ్, యువతి యువకులు పాల్గొన్నారు.

# పాస్టర్ల సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే అరూరి



**వరంగల్ రూరల్, అక్టోబర్ 2, మనం న్యూస్ :** గ్రేటర్ వరంగల్ 66 డివిజన్ హసన్‌పర్తి కల్వరి ప్రార్దన మందిరంలో జరిగిన హసన్‌పర్తి మండల పాస్టర్ల ఫెలోషిప్ సర్వసభ్య సమావేశానికి బిఅర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరూరి రమేష్ మూడవసారి అత్యధిక మెజార్టీతో విజయం సాధించాలని పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని మతాలకు అన్ని వర్గాలకు సమ ప్రాధాన్యత కల్పిస్తూ అన్ని మతాల పండుగలను అధికారికంగా నిర్వహిస్తున్న ఏకైక ప్రభుత్వం, ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ మాత్రమేనని అన్నారు. క్రిస్మస్ వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడమే కాకుండా పేద క్రైస్తవులకు బట్టలు పంపిణి చేస్తున్నట్లు తెలిపారు. ప్రతీ సంవత్సరం క్రిస్మస్ పండుగ సందర్భంగా అరూరి గట్టుమల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో వర్దన్నపేట నియోజకవర్గ పరిధిలోని పాస్టర్ల దంపతులకు బట్టలు అందిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ల సంఘం మండల ఛైర్మన్ ఎసన్న, అద్యక్షులు షాలోమ్, రత్నం, డివిజన్ అధ్యక్షులు శ్రీధర్, మార్కెట్ డైరెక్టర్లు సురేందర్ రెడ్డి, రాజేశ్వర రావు, బిఅర్ఎస్ నాయకులు కుమార స్వామీ, శ్రీను, యుగేందర్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

### నేను ఎప్పుడు తప్పు చేయలేదు

# నాపై ఏలాంటి కేసులు లేవు

**మొదటి పేజీ తరువాయి....** అన్నారు. సోమవారం మండలంలోని జీడికల్ శ్రీ వీరచాలా రామచంద్రస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండలంలోని రాంచంద్రగూడెం, జీడికల్, గుమ్మడివెల్లి, సిరిపురం, కళ్లెం, మాణిక్యపురం, మందోని గూడెం గ్రామాలలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి మాట్లాడుతూ దేవాదుల కుడి కాలువ ద్వారా ప్రతి ఎకరాకు సాగు నీరు అందిస్తానని, ఖరీఫ్ సీజన్ వచ్చే సరికి కాలువ పూర్తి చేసి మండలంలోని అన్ని చెరువులు నింపుతానని అన్నారు. జీడికల్ ఆలయం పూర్తిగా అభివృద్ధి కాలేదని, జీడికల్ దేవాలయమునకు మా కుటుంబానికి సంబంధం ఉందని మా తండ్రి పుట్టిన వెంటుకలు తీశారాని మా కుటుంబసభ్యులు చెప్పేవారని అన్నారు. నేను గెలిచిన వెంటనే జనగామ నుండి జీడికల్ వరకు డబుల్ రోడ్డు వేయిస్తానానని అన్నారు. సిఎం కేసీఆర్ ను దేవాలయమునకు తీసుకవచ్చి అభివృద్ధి చేస్తా అని తెలిపారు.

### కాంగ్రెస్, బీజేపీ పార్టీల మాటలు నమ్మవద్దు .....

కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలు వేస్ట్ అని అరిచేతులో వైకుంఠం చూపిస్తారని, కాంగ్రెస్ పాలించే



ప్రాంతాలు రాజస్థాన్, చత్తీస్‌ఘడ్, కర్ణాటకలో అభివృద్ధి ఎలా ఉందో ఒక్కసారి ఆలోచన చేయాలని ప్రజలకు సూచించారు. కాంగ్రెస్ పార్టీకి జాతీయ విధానం ఉండాలని, అన్ని రాష్టాలలో పథకాలు ప్రవేశపెట్టాలని కేవలం ఎన్నికల కోసమే ఈ పథకాలు అని ఆయన విమర్శించారు. ప్రధాని మోదీ తెలంగాణకు చేసింది ఏమిలేదని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ ఎన్నికలు వచ్చినప్పుడే గ్రామలకు వస్తారు అని వారి మాటలు నమ్మి మోసపోవద్దు అని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గుడి వంశీధర్ రెడ్డి, ఎంపిపి చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు బస్వాగాని శ్రీనివాస్, పిఏసిఎస్ చైర్మెన్లు మలిగే శ్రీశైలం, భూషిగంపల ఉపేందర్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

### బాపూజీ విగ్రహానికి

# పూలమాల వేసి....

**మొదటి పేజీ తరువాయి....** పెట్టారని అన్నారు. గాంధీజీ ఆచరణాత్మకమైన, శాంతి, సౌభ్రాతృత్వానికి, సహనానికి మారుపేరైన అహింసా సిద్ధాంతాన్ని మనకు అందించారని తెలిపారు. ముఖ్యమంత్రి కేసిఆర్ మహాత్ముని ఆశయాలను స్ఫూర్తి గా తీసుకొని గ్రామీణ స్వరాజ్యం కొరకు పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి కార్యక్రమాల ద్వారా సమగ్ర అభివృద్ధి చేసుకొంటూ ప్రగతిలో ముందుండి ఎన్నో అవార్డులు అందుకుంటున్నామని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సూచనల మేరకు భారత స్వతంత్ర వజ్రోత్సవాల సమయంలో చాలా గొప్పగా మహాత్మాగాంధీ జీవితాన్ని గొప్పగా చిత్రీకరించిన 'గాంధీ' చిత్రాన్ని గ్రేటర్ వరంగల్ వ్యాప్తంగా ప్రదర్శన చేసుకున్నాం, వేల మంది విద్యార్థులు గాంధీజీ స్వతంత్ర పోరాటాన్ని, వారి జీవితాన్ని ఆలకించి.. చూసి ఆనందించి.. ఆదర్శంగా స్వీకరించే అవకాశాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ కల్పించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, ఈఈ లు సంజయ్ కుమార్, డిఈ రవి కుమార్, బల్దియా విభాగాల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుడికి ట్రై సైకిల్ అందజేత

**-బిఆర్ఎస్ మండల కన్వీనర్ కంది కృష్ణ రెడ్డి, సర్పంచ్ కుండే మల్లయ్య**



**చెన్నారావుపేట, అక్టోబర్ 2, మనం న్యూస్ :** మండల కేంద్రానికి చెందిన దివ్యాంగుడు తడుక అనిల్ కుమార్ కు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు బిఆర్ఎస్ మండల కన్వీనర్ కంది కృష్ణ రెడ్డి, సర్పంచ్ కుండే మల్లయ్య దివ్యాంగుడు తడుక అనిల్ కుమార్ కు ట్రై సైకిల్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమం కోసం పింఛన్లు. మూడు చక్రాల వాహనాలను, ట్రై సైకిల్స్ అందజేస్తూ వారికి ఎంతగానో సహాయపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ కో ఆప్షన్ మెంబర్ రఫీ, తోటి శ్రీనివాస్, దారవత్ శ్రీను, ఉప సర్పంచ్ మాధవి, కార్యదర్శి రాజేందర్, వార్డు సభ్యులు బండి ఉపేందర్, సురేందర్, మహేందర్ రెడ్డి, మరాఠీ నర్సయ్య, పరకాల రాజన్న, దేవ్ సింగ్, అంగన్వాడి లు దేవమ్మ, విజయ, లక్ష్మి బాయి, మంజుల, మహిళ సమైక్య సిఏ లు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## సిద్ధార్థ గురుకులంలో గాంధీ జయంతి వేడుకలు



**చెన్నారావుపేట, అక్టోబర్ 2, మనం న్యూస్ :** చెన్నారావుపేట మండల కేంద్రంలోని సిద్ధార్థ గురుకుల విద్యాలయంలో అక్టోబర్ 2 గాంధీ జయంతి ఘనంగా నిర్వహించారు. సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ కంది గోపాల్ రెడ్డి గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్లు, హెచ్ఎం కరుణాకర్, వల్ల వేణు, బొనగాల రమేష్, మేడి రమేష్, కృష్ణమోహన్, అల్లం రవి, చినరాజు, ముదురు పద్మ, కవిత, రజిత, రోజా, రోజా రాణి, సంధ్య, లావణ్య తదితరులు పాల్గొన్నారు

## మహాత్ముడికి ఘన నివాళి

**-మహాత్మాగాంధీకి ఘన నివాళులు అర్పించిన ఎమ్మెల్యే చల్లా**



**పరకాల, అక్టోబర్ 2, మనం న్యూస్ :** అహింసతో దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన మహాత్మాగాంధీ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని పరకాల శాసన సభ్యులు చల్లా ధర్మారెడ్డి అన్నారు. మహాత్మా గాంధీ జయంతిని పరకాల పట్టణ కేంద్రంలోని గాంధీ చౌక్, అమరాధమంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పరకాల పట్టణంలోని కాచం వీరయ్య సెంటర్ కూడలి వద్ద గాంధీ చౌక్ సెంటర్ గా నామకరణం చేశారు.

# సింగరాజుపల్లి గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యే చల్లా





**వరంగల్ రూరల్, అక్టోబర్ 2, మనం న్యూస్ :** పరకాల నియోజకవర్గం దామెర మండలం సింగరాజుపల్లి గ్రామంలో రూ 3 కోట్ల 4 లక్షలతో సింగరాజుపల్లి నుంచి హరిచ్చంద్ర నాయకతండా వరకు నూతన రోడ్డు నిర్మాణ పనులకు పరకాల శాసన సభ్యులు చల్లా ధర్మారెడ్డి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే అన్ని వర్గాల వారు అభివృద్ధి చెందుతున్నారని అన్నారు. నియోజకవర్గంలో దాదాపు అన్ని గ్రామాలలో రోడ్ల పనులు పూర్తి అయ్యాయని అన్నారు. అక్కడక్కడ కొన్ని రోడ్లు మరమత్తులు కూడా త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. గ్రామాలలో తప్పుడు ప్రచారం చేస్తున్న ప్రతిపక్ష నాయకులు పద్ధతి మార్చుకొని జరుగుతున్న అభివృద్ధికి సహకరించాలన్నారు. మోదీ అంటే నమ్మించి మోసం చేయడమేనని ప్రజలందరికీ తెలుసునని అన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న ప్రజలు మార్పు కోరుకుంటున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, సొసైటీ, మార్కెట్ చైర్మన్లు, కమిటీ సభ్యులు, రైతుబంధు కన్వీనర్లు, సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో వెలుగులు





**-కౌకొండ గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యే చల్లా**

**నడికూడ, అక్టోబర్ 2, మనం న్యూస్ :** నడికూడ మండలం కౌకొండ గ్రామంలో పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పర్యటించారు. పర్యటనలో భాగంగా గ్రామంలో రూ.1 కోట్ల 55 లక్షలతో కౌకొండ గ్రామం నుంచి నర్సింహులపల్లి (వయా ఒగ్రెబాట) నూతన రోడ్డు నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 60 ఏళ్లు పాలించి రాష్ట్రాన్ని అంధకారం చేసిందని, సీఎం కేసీఆర్ తొమ్మిదేళ్లలో రాష్ట్రంలో వెలుగులు నింపుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పాలించే రాష్ట్రాలలో ఏ పథకాలు అమలు చేస్తున్నారో చెప్పి గ్రామాలలో తిరగాలని మండిపడ్డారు. పక్క రాష్ట్రాల్లో రైతుల గురించి పట్టించుకునే నాథుడే లేడని, దీంతో వారు తెలంగాణకు వచ్చి పంటను అమ్ముకుంటున్నారని గుర్తుచేశారు. గ్రామాలలో తప్పుడు ప్రచారాలు చేస్తున్న ప్రతిపక్ష నాయకులను గ్రామాల్లో గ్రామస్తులు సరైన రీతిలో బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సొసైటీ, మార్కెట్ చైర్మన్లు, కమిటీ సభ్యులు, రైతుబంధు కన్వీనర్లు, సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# సమాజంలో ఫొటోగ్రాఫర్ల పాత్ర కీలకం

**-ఎంపీపీ తేజావత్ గోవర్ధన్**

**-పోస్టర్ ఆవిష్కరణ**



**నర్మెట్ట, అక్టోబర్ 2, మన న్యూస్ :** సమాజంలో ఫోటోగ్రాఫర్ల పాత్ర కీలకమైనదని వారి సమస్యల పరిష్కారం పట్ల తాము అండగా ఉంటామని ఎంపీపీ తేజావత్ గోవర్ధన్ జెడ్పిటిసి మాలోతు శ్రీనివాస్ అన్నారు. ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ సోమవారం ఏర్పాటు చేసిన ఫోటోగ్రాఫర్ల ఎక్స్పో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన వారు మాట్లాడారు. ఈ సందర్భంగా మండల ఫోటోగ్రాఫర్ల సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన వలబోజు రమేష్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు ఎండి గౌస్, వైస్ ఎంపీపీ మంకెన ఆగిరెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు కళ్యాణం మురళి, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చింతకింది సురేష్, కోఆర్డినేటర్ సుధాకర్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు రామిని శివరాజ్ గుప్తా, పార్టీ మండల ఉపాధ్యక్షుడు పిట్టల రాజు, కుంటి కమలాకర్, ఫోటోగ్రాఫర్ల జిల్లా కోశాధికారి వల్లభు శ్రీనివాస్, నాయకులు జనార్ధన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు



**లింగాల ఘనపురం, అక్టోబర్ 2, మనం న్యూస్ :** మండల కేంద్రంలోని మహాత్మా గాంధీ 154 జయంతి వేడుకలు మండల కాంగ్రెస్ పార్టీ సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొల్లూరి శివ కుమార్, కళ్లెం పిఏసిఎస్ డైరెక్టర్ ఎలమూర్తి, గ్రామ సర్పంచ్ విజయమనోహర్, యువజన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కీసర దిలీప్ రెడ్డి, నియోజకవర్గ యువజన అధ్యక్షుడు బస్వాగాని అనిల్, మండల యువజన అధ్యక్షుడు చిటకొరు సంపత్, పిఏసిఎస్ మాజీ డైరెక్టర్ నీల మోహన్, గ్రామ శాఖ అధ్యక్షుడు బూట్ రెడ్డి రాజ రవీందర్ రెడ్డి, బూరుగు మహర్షి, నాగభూషణం, పడిడ రాజశేఖర్, తుది యాదగిరి, గట్టగల్ల సత్తయ్య, దండు యాదగిరి, ఎలా ఆంజనేయులు, వంగ ఉప్పలయ్య, కళ్లెం గ్రామశాఖ శ్రీనివాస్, శ్రీదర్ రెడ్డి, యూత్ నాయకులు, అజయ్, ప్రకాష్, సురేందర్ పాల్గొన్నారు. అదే విధంగా ప్రభుత్వ కార్యాలయం, గ్రామపంచాయతీ కార్యాలయంలో అధికారులు, ప్రజాప్రతినిధులు ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు

# బాపూజీ ఆశయాలను నెరవేరుద్దాం

**-ఎంపీపీ తేజావత్ గోవర్ధన్,**
**ఎస్సై గైకాడ అనిల్ కుమార్**
**-ఆర్యవైశ్య సంఘం నాయకులు,**
**-గ్రామపంచాయతీ లు, మహిళా సంఘాలు**



**నర్మెట్ట, అక్టోబర్ 2, మనం న్యూస్ :** శాంతి అహింస పరమో ధర్మ అంటూ స్వాతంత్రోద్యమం నడిపి దేశానికి బానిస సంకెళ్ల నుండి విముక్తి కలిగించిన మహాత్ముని ఆశయాలను అందరూ పాటించాలని ఎంపీపీ తేజావత్ గోవర్ధన్, ఎస్సై గైకాడి అనిల్ కుమార్, ఆర్యవైశ్య సంఘం నాయకులు జోగిపర్తి ఉపేందర్, ఉప సర్పంచ్ గోపగోని శ్రీనివాస్ గౌడ్, విఓ అధ్యక్షురాలు ఆమెడపు గీత అన్నారు. మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలతో పాటుగా పలు సంఘాల ఆధ్వర్యంలో సోమవారం గాంధీ జయంతిని నిర్వహించి మహాత్మునికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాలలు వేసి పండ్లు పంపిణీ చేశారు. అనంతరం మహాత్ముడు చేసిన సేవలను కొనియాడుతూ ఆయన ఆశయాలను నెరవేరుస్తామని ప్రతిజ్ఞలు చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మాలోతు శ్రీనివాస్, జెడ్పీ కోఆప్షన్ ఎండి గౌస్, వైస్ ఎంపీపీ మంకెన ఆగిరెడ్డి, ఎంపిటిసిల ఫోరం మండల శాఖ అధ్యక్షుడు కళ్యాణం మురళి, జోజి రెడ్డి, టిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు చింతకింది సురేష్, కోఆర్డినేటర్ నీరటి సుధాకర్, కుంటి కమలాకర్, పిట్టల రాజు, సరాబు మధు, బచ్చు విక్రమ్, మెతుకు మధు, లక్ష్మణ్, శ్రీశైలం, పజ్జూరి మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి ఎర్రబెల్లిని కలిసిన మండల నాయకులు

**- రూ.30 లక్షల అభివృద్ధి నిధులు మంజూరు....**



**నర్మెట్ట, అక్టోబర్ 2, మనం న్యూస్ :** టిఆర్ఎస్ ఉమ్మడి మండలాల కన్వీనర్ పెద్ది రాజిరెడ్డి, సర్పంచులు ఆమెడపు కమలాకర్ రెడ్డి, పగడాల విజయ నర్సయ్య సోమవారం పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత గ్రామాలైన నర్మెట్ట హనుమంతపూర్ లతోపాటు మచ్చుపహాడు అభివృద్ధికి సహాయ సహకారాలు అందించవలసిందిగా వారు మంత్రిని కోరారు వెంటనే స్పందించిన ఆయన గ్రామాలలో సీసీ రోడ్ల నిర్మాణానికి గాను రూపాయలు 30 లక్షలు కేటాయించనున్నట్లు వారికి తెలిపారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపుకు ప్రతి కార్యకర్త, నాయకులు సైనికుల్లా పనిచేసి అత్యధిక మెజార్టీతో అభ్యర్థులను గెలిపించాలని ముఖ్యమంత్రి కేసీఆర్ ను హ్యాట్రిక్ ముఖ్యమంత్రిని చేసే బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ సందర్భంగా నాయకులు మంత్రి ఎర్రబెల్లికి కృతజ్ఞతలు తెలిపారు. ఆయనను కలిసిన వారిలో వార్డు సభ్యులు పొన్నం బాలకృష్ణ, ముక్కెర మహేందర్ తదితరులు ఉన్నారు

# "డిజిటల్ టెక్నాలజీస్ అండ్ ఇండియన్ యూత్" అనే అంశంపై టెక్ టాక్ సెషన్ నిర్వహణ

**వరంగల్, అక్టోబర్ 1, మనం న్యూస్ :** కిట్స్ వరంగల్ క్యాంపస్‌లోని సివిల్ సెమినార్ హాల్‌లో "డిజిటల్ టెక్నాలజీస్ అండ్ ఇండియన్ యూత్" అనే అంశంపై టెక్ టాక్ సెషన్ నిర్వహించారు. "ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో భారతీయ స్వధర్మాన్ని ఉపయోగించి డిజిటల్ టెక్నాలజీ లు, భారతీయ యువత పాత్ర పై ఈ టెక్ టాక్ సెషన్ దృష్టి సారించింది" అని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె అశోక్ రెడ్డి వెల్లడించారు. ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీస్ (టిపిఓ), కాకతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ వరంగల్ ( కిట్స్‌డబ్ల్యూ ) టెక్ తృతీయ సంవత్సరం విద్యార్థులు ప్రయోజనం కోసం "భారతీయ స్వధర్మంతో సహా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ని ఉపయోగించి డిజిటల్ టెక్నాలజీస్, భారతీయ యువత పాత్ర" అనే పేరుతో టెక్ టాక్ సెషన్‌ను నిర్వహించింది అని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె అశోక్ రెడ్డి తెలిపారు. దీనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన టెక్ మహీంద్రా, హైదరాబ్, గ్లోబల్ డెలివరీ హెడ్, కూర వెంకటేశ్వర రెడ్డి పాల్గొన్నారు. దీనిని కిట్స్ వరంగల్ క్యాంపస్‌లోని సివిల్ సెమినార్ హాల్‌లో నిర్వహించారు.



ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన టెక్ మహీంద్రా, హైదరాబ్, గ్లోబల్ డెలివరీ హెడ్ కూర వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ ఏఐ మొత్తం ఐటి పరిశ్రమను ప్రభావితం చేసే కీలక అంశాలు, సమీప భవిష్యత్తులో అత్యంత ప్రజాదరణ పొందిన సాంకేతికతగా మారుతుందని, ప్రస్తుత పరిశ్రమ పోకడలపై అంతర్‌రాష్ట్రులు, ఒక విద్యార్థి వృత్తిని రూపొందించుకోవడానికి దీనిపై దృష్టి పెట్టాలి అని ఆయన ఉద్ఘాటించారు. స్వధర్మం యొక్క అర్థం ఏమనగా నైపుణ్యాలు, ప్రతిభ, ఏ విధమైన సాంకేతిక నిపుణత చర్యకైనా బాధ్యత వహించే స్వంత ఆలోచన రేకెత్తించడం, పాటించడం అని నొక్కి చెప్పారు. ఇది పరిశ్రమకు సిద్ధంగా ఉన్న ఇంజనీర్‌కు సంబంధించిన నైపుణ్యాన్ని నేర్చుకోవడం, సాధించడం స్కిల్ సెట్ పొందడానికి దారి తీస్తుంది.

ఒక ఇంజనీరింగ్ విద్యార్థి నుండి పరిశ్రమ వారు కెరీర్ ప్లానింగ్, ప్రిపరేషన్, సాఫ్ట్ స్కిల్స్, ఇంటర్ పర్సనల్ స్కిల్స్, సౌండ్ డొమైన్ , అప్లికేషన్ నాలెడ్జ్ అనే మొదలగు వాటి ని ఆశిస్తోంది అని సగర్వంగా తెలుపుతూ ఆయన ప్రసంగాన్ని ముగించారు. ఈ సందర్భంగా కిట్స్ కళాశాల యాజమాన్యం, ఫార్మర్ రాజ్య సభ





ఎంపి., కిట్స్ వరంగల్ చైర్మన్ కెప్టెన్ వి లక్ష్మీకాంత రావు, కోశాధికారి పి నారాయణ రెడ్డి, అదనపు కార్యదర్శి, హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ విద్యార్థి టెక్ టాక్ సెషన్ కార్యక్రమాన్ని నిర్వహించినందుకు ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్స్ బృందాన్ని అభినందించారు.

ఈ సందర్భంగా కిట్స్‌డబ్ల్యూ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె అశోక్ రెడ్డి మాట్లాడుతూ వర్ధమాన సాంకేతికతలపై విద్యార్థులకు శిక్షణ ఇచ్చి వారిని పరిశ్రమకు సన్నద్ధం చేయడమే టెక్ టాక్ సెషన్ నిర్వహణ లక్ష్యమని వివరించారు. అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలతో పాటు, ఎంహెచ్ఆర్‌డి యొక్క చొరవ అయిన ఇన్‌స్టిట్యూషన్ ఇన్నోవేషన్ కౌన్సిల్ (ఐఐసి), ఏఐసిటిఈ ఐడియా లాబ్ మార్గదర్శకత్వంలో విద్యార్థులలో ఆవిష్కరణ, పరిశోధన, వ్యవస్థాపకత యొక్క సంస్కృతిని క్రమపద్ధతిలో పెంపొందించడానికి ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ విభాగం వివిధ వర్క్‌షాప్‌లు, సెమినార్‌లను నిర్వహిస్తోంది. ఆవిష్కరణ, పరిశోధన, వ్యవస్థాపకత కార్యకలాపాలపై దృష్టి సారించే పాఠ్యాంశాల ఆధారంగా బోధన అందించడం, తాజా సాంకేతిక సాధనాలతో సమలేఖనం చేయబడిందని ఆయన తన ప్రసంగంలో సగర్వంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కిట్స్ కళాశాల యాజమాన్యం సభ్యులు, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె అశోక రెడ్డి, డీన్ ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్స్ ప్రొఫెసర్ వై పురందర్, టిపిఓ డా టి చంద్రబాయి, కార్పొరేట్ రిలేషన్స్ మేనేజర్ ఇ కిరణ్ కుమార్, వివిధ విభాగాల డీన్స్, విభాగాదిపతులు, ఫిజికల్ సైన్సెస్ విభాగాధిపతి, డా డి ప్రభాకరా చారి, ఆప్టిట్యూడ్ ట్రైనర్‌గా అసిస్టెంట్ ప్రొఫెసర్లు, జి ధనుష్, డి శరత్, పి సింధూర, పి అరుణ కుమారి వివిధ విభాగాల హెడ్‌లు, అందరు డీన్‌లు, పలువురు బోధన, బోధనేతర సిబ్బంది, 235 విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ అవయవ దానం చెయ్యాలి

## -సర్పంచ్ జ్యోతి ప్రభాకర్, వైద్యాధికారి సరోజ



**చెన్నారావుపేట, అక్టోబర్ 2, మనం న్యూస్ :** ప్రతి ఒక్కరూ అవయవ దానం చేయటానికి ముందుకు రావాలని మగ్దుంపురం సర్పంచ్ పెండ్యాల జ్యోతి ప్రభాకర్, వైద్యాధికారి సరోజ పిలుపునిచ్చారు. సోమవారం చెన్నరావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మగ్దుంపురం పల్లె దవాఖానలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా సర్పంచ్, వైద్యాధికారి సరోజ మాట్లాడుతూ అరోగ్య సమస్యలు రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనారోగ్య సమస్యలు వచ్చినా వెంటనే స్థానిక వైద్య సిబ్బందిని కలిసి మందులు తీసుకోవాలని సూచించారు. అవయవదానం చేయటానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఈ సందర్భంగా అవయవదానం చెయ్యాలని ప్రతిజ్ఞ చేయించారు. ప్రస్తుతం దోమల ఉధృతి ఎక్కువగా ఉన్నందున జ్వరాలు వస్తాయని దోమల నివారణకు ప్రతి ఒక్కరూ చర్యలు తీసుకోవాలని, నీరు నిల్వ ఉండే ప్రాంతాలను గుర్తించి నివారణ చర్యలు తీసుకోవాలన్నారు. తాగునీరు వేడి చేసి వడపోసుకొని తాగాలని సూచించారు. ప్రజలు బయట తయారు చేసిన ఆహార పదార్థాలు తినొద్దని అన్నారు. బయటి ఎక్కువగా తినే వారికి టైపాయిడ్, కామెర్లు, అల్సర్లు లాంటి వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆరోగ్య శిభిరం ఏర్పాటు చేసి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ రామెల్, వైద్య సిబ్బంది శివాజీ, వెంకట్ రెడ్డి, లింగమూర్తి, సార్య, సురేందర్, మంజుల, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# గాంధీ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం జయప్రదం





**నర్సంపేట, అక్టోబర్ 2, మనం న్యూస్ :** సంఘమిత్ర యూత్ ఆర్గనైజేషన్ నర్సంపేట, యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి సంయుక్త ఆధ్వర్యంలో 02 అక్టోబర్, 2023 సోమవారం రోజున " మహాత్మ గాంధీ జయంతి " సందర్భంగా మెగా రక్తదాన శిబిరం నిర్వహించగా 35 మంది యువకులు స్వచ్ఛందంగా రక్తందానం చేశారు. అత్యవసర సమయంలో రక్తం దొరకక ఎవరు ఇబ్బంది పడొద్దు అనే ముఖ్య ఉద్దేశ్యంతో ఈ శిబిరాన్ని నిర్వహించి నర్సంపేట పట్టణం గవర్నమెంట్ హాస్పిటల్ బ్లడ్ బ్యాంకు 35 యూనిట్ల రక్తాన్ని సేకరించి అందజేశామని నిర్వాహకులు గొంగళ్ళ అశోక్, బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ (స్విమ్మర్ రాజు) తెలిపారు. ఈ రక్తదాన శిబిరంలో సంఘమిత్ర యూత్ ఆర్గనైజేషన్ నర్సంపేట అధ్యక్షులు గొంగళ్ళ అశోక్, యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్, బ్లడ్ మోటివేటర్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు), అలువాల తేజస్వి, తోట రవి, డాక్టర్ కల్యాణి, స్నేహ, ల్యాబ్ టెక్నీషియన్ శ్రీనివాస్ , బుచ్చిరాజు, స్టాఫ్ నర్స్ పూజిత, సరస్వతి, మహేష్, రక్తదాతలు నిమ్మనబోయిన నవీన్, రామకృష్ణ, రవికుమార్, సుమన్, తిలక్ , సతీష్, సుధీర్, రాజు, శ్రీకాంత్, పుప్పాల అఖిల్, చీర సాగర్, దేవులపెల్లి రాజేష్, మంచాల జయరాం, చింతల విజయ్, అభిలాష్, రాంబాబు, సందీప్, రాకేష్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు

# పనిచేసే ప్రభుత్వాలను ఆదరించాలి : ఎమ్మెల్యే చల్లా





## -కళ్యాణ లక్ష్మి, షాది ముబారాక్ చెక్కులు పంపిణీ...

**హనుమకొండ నక్కలగుట్ట, అక్టోబర్ 2, మనం న్యూస్ :** ప్రజలు పనిచేసే ప్రభుత్వాలను ఆదరించాలని పరకాల శాసన సభ్యులు చల్లా ధర్మారెడ్డి అన్నారు. హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలానికి చెందిన 43 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి హనుమకొండలోని వారి నివాసంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలుచేస్తున్నదని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, అందుతున్న సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడా లేవని తెలిపారు. రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించి సీఎం కేసీఆర్ రుణం తీర్చుకోవాలని కోరారు. గ్రామాలలో తప్పుడు ప్రచారాలు చేస్తున్న ప్రతిపక్ష నాయకులను తగిన రీతిలో బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



**చెన్నారావుపేట, అక్టోబర్ 2, మనం న్యూస్ :** జాతిపిత మహాత్మా గాంధీ 154 వ జయంతిని పురస్కరించుకుని చెన్నారావుపేట మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. కాంగ్రెస్ మండల అద్యక్షులు భూక్య గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి వారి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా గోపాల్ నాయక్ మాట్లాడుతూ అహింస మార్గంలోనే భారతదేశానికి స్వాతంత్ర్యం సంపాదించిన మహెూన్నత వ్యక్తి మహాత్మ గాంధీ అని, ప్రపంచ దేశాల్లో నేటికీ కీర్తించబడుతున్న వ్యక్తి బాపూజీ అని అలాంటి వ్యక్తి మార్గదర్శకత్వంలో నిర్మించబడ్డ పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. నిజమైన గ్రామ స్వరాజ్యం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, సర్పంచ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దేన రమేష్, మాజీ ఎంపిటిసి బిళ్ళ ఇంద్రసేన రెడ్డి, మైనారిటీ సెల్ మండల అద్యక్షులు అమీరొద్దీన్, మాజీ సర్పంచ్ బండి బాలరాజు, గొల్లపెల్లి గ్రామ ఉప సర్పంచ్ అరుణ రాంచందర్, పత్తి నాయక్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు రవి నాయక్, నాయకులు జోరు వీరయ్య, చేవ్వ వెంకన్న, కూస సుదర్శన్, బాధవత్ వీరు నాయక్, బాలు నాయక్, జెపాల్ రెడ్డి, యువజన కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు లక్క రాజు, పత్తి నాయక్ తండా గ్రామ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు దేశానికే ఆదర్శం : ఎమ్మెల్యే చల్లా



**హనుమకొండ నక్కలగుట్ట, అక్టోబర్ 2, మనం న్యూస్ :** కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని పరకాల శాసన సభ్యులు చల్లా ధర్మారెడ్డి అన్నారు. వరంగల్ జిల్లా గీసుగొండ, ఖిలా వరంగల్ లకు చెందిన 29 మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను హనుమకొండలో వారి నివాసంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం అనేది ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచనలో పుట్టిందన్నారు. తెలంగాణలో ప్రవేశపెడుతున్న పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సీఎం కేసీఆర్ అండగా నిలుస్తున్నారని తెలిపారు. ఈ పథకాలతో సీఎం కేసీఆర్ నిరుపేద ఆడపడుచులకు పెద్దన్నలా అండగా ఉంటున్నారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



**టేకుమట్ల, అక్టోబర్ 2, మనం న్యూస్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం సోమనపల్లి గ్రామంలో అంగన్వాడి కేంద్రం వద్ద గాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా గాంధీ జయంతి వేడుకకు ఉద్ద మారి మణేంద్ర అనే విద్యార్థి గాంధీజీ వేషధారణలో వస్త్రం యొక్క రాట్నం తింపుతూ చూడముచ్చటగా కనిపించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయురాలు మారపల్లి తిరుమల, అంగన్వాడి ఆయా రాజమ్మ తోపాటు అంగన్వాడి పిల్లలు, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తిరుపతి, వివి స్వప్న పాల్గొన్నారు

### జాతిపిత మహాత్మా గాంధీకి

# ఘన నివాళులర్పించిన ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

**నర్సంపేట, అక్టోబర్ 2, మనం న్యూస్ :** సత్యాగ్రహమే ఆయుధంగా, అహింసా మార్గంలో పోరాడి కోట్లాది మంది భారతీయులకు స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు అందించిన మహనీయుడు మన జాతిపిత, "మోహన్ దాస్ కరంచంద్ గాంధీ" 154 వ జయంతి సందర్భంగా సోమవారం నర్సంపేట పట్టణంలోని వారి విగ్రహానికి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించి, భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడంలో, జాతి



సమైక్యత కొరకు వారు పోషించిన ప్రధాన పాత్ర తీరును ఈ సందర్భంగా అభివర్ణించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జెడ్పి వైస్ చైర్మన్, మున్సిపల్ చైర్ పర్సన్, కమీషనర్, ఓడిసిఎంఎస్ చైర్మన్, పట్టణ పార్టీ ముఖ్య నాయకులు, క్లస్టర్ భాద్యులు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, పట్టణ యువజన అధ్యక్షులు, బిఆర్టియు జిల్లా అధ్యక్షులు, నాయకులు, ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ విగ్రహానికి నివాళులర్పించిన మంత్రి, ఎమ్మెల్యే, కలెక్టర్లు, కమిషనర్





**హనుమకొండ, అక్టోబర్ 2, మనం న్యూస్ : గాంధీ జయంతిని పురస్కరిం చుకు ని హన్మకొండ పబ్లిక్ గార్డెన్స్ లో సోమవారం మహాత్మా గాంధీ విగ్రహానికి రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకం రావు, రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, కలెక్టర్లు పి ప్రావీణ్య, సిక్తా పట్నాయక్, జిడబ్ల్యూఎంసీ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా, తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.**



# వయోవృద్ధుల సంక్షేమానికి జిల్లా యంత్రాంగం కృషి

### -జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు అశ్విని తానాజీ వాకాడే

**వరంగల్, అక్టోబర్ 2, మనం న్యూస్ :** సోమవారం ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవాన్ని జిల్లా కలెక్టరేట్లో ఘనంగా నిర్వహించడం జరిగింది. జిల్లా సంక్షేమ అధికారి శారద, జిల్లా స్వీప్ నోడల్ ఆఫీసర్ నరసింహమూర్తి, వయోవృద్ధుల సంక్షేమ సంఘం సభ్యులు, జిల్లాలోని వృద్ధులు పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం వయోవృద్ధుల సంక్షేమం కోసం చేపట్టిన కార్యక్రమాలను, వారి హక్కులను వివరిస్తూ సమాజంలో వయోవృద్ధుల అవసరాలను వారి బాధ్యతలను తీర్చి కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన బాధ్యత కొడుకులు, కూతుళ్ళపై ఉన్నదని






అన్నారు. కుటుంబ వివక్షతకు గురి అయిన పక్షంలో తక్షణ సహాయార్థం 14567 నెంబర్ ద్వారా ఫిర్యాదు అందించవచ్చని తద్వారా వారి సమస్యను పరిష్కరించి వృద్ధులు ఆత్మగౌరవంతో బతికే విధంగా పగడ్బందీగా చర్యలు తీసుకుంటామన్నారువీరు వయసులో మరింత జ్ఞానం పొందిన వారని మాత్రమే వృద్ధులని అనుభవంలో వివరించారు. ఆసరా పథకం ద్వారా లబ్ధి పొందుతున్న పింఛన్ దారుల సమస్యలను పరిష్కరిస్తామని వివరించారు. అంతకుముందు వయోవృద్ధుల సంక్షేమ సంఘం ప్రతినిధులు ప్రస్తుతం వారు ఎదుర్కొంటున్న సమస్యలు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల గురించి సుదీర్ఘంగా వివరించారు.జిల్లా స్వీప్ నోడల్ అధికారి నరసింహమూర్తి మాట్లాడుతూ సీనియర్ సిటిజన్ ఓటర్లకు ఓటు హక్కు ప్రాధాన్యత గురించి, ఓటు వేసే విధానం గురించి, ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. ఓటు వేయడంతో పాటు యువతను మేల్కొల్పాలని కోరారు. అనంతరం వృద్ధుల దినోత్సవం పురస్కరించుకొని 35 మంది వృద్ధులను శాలువాలతో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ కార్యాలయ ఈఓ పరమానంద సీనియర్ సిటిజన్స్ సంక్షేమ సంఘం మెంబర్స్ పాల్గొన్నారు

## బిఆర్ఎస్ పార్టీలో చేరిన భీమారం గ్రామ రజక కులస్థులు



**హనుమకొండ సుబేదారి, అక్టోబర్ 2, మనం న్యూస్ :** గ్రేటర్ వరంగల్ 55 డివిజన్ పరిధిలోని భీమారం గ్రామానికీ చెందిన సుమారు 50 మంధి రజకులు, ఇతరులు సోమవారం హన్మకొండ లోని ప్రశాంత్ నగర్ లోనీ ఎమ్మెల్యే నివాసంలో 55 వ డివిజన్ కార్పోరేటర్ రజిత వెంకటేశ్వర్లు అద్వర్యంలో బిఅర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ సమక్షంలో బిఅర్ఎస్ పార్టీ లో చేరడం జరిగింది. వీరందరికీ ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. పార్టీలో చేరిన వారిలో మాదారపు సదానందం, గట్టికొప్పుల నవీన్, మాదారపు వెంకట్రాములు, లక్ష్మి, రమ, సురేష్, లత, చందనగిరి రోహిత్, పున్నం కోమల, మహేష్, శ్రీహర్ష, సురేష్, పాలడుగుల స్వామి, సుజాత, హరీష్, సుష్మిత, పున్నం బాబు, రజిత, రష్మిత, శివ, కేసరాజు శ్రీను, హారిక, మౌనిక, అనసూర్య తదితరులు పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ అద్యక్షులు అటికం రవీందర్, గ్రామ అద్యక్షులు రాయికంటి సురేష్ కుమార్, రాయికంటి సుదాకర్, దివిజన్ మహిళా అధ్యక్షులురాలు గడ్డం భాగ్యలక్ష్మి, భగత్, లక్ష్మీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలు



**వరంగల్, అక్టోబర్ 2, మనం న్యూస్ :** వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిపాలన భవన ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో క్రైం డిసిపి దాసరి మురళీధర్ గాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందసర్భంగా గాంధీ కి నివాళు అర్పించిన వారిలో సెంట్రల్ జోన్, ఈస్ట్ జోన్ డిసిపి లు అబ్దుల్ బారి, రవీందర్, అదనపు డిసిపి లు రాగ్యానాయక్, సురేష్ కుమార్, ఏసిపి లు, ఆర్ఐ లు, ఇన్స్పెక్టర్లు తోపాటు ఇతర విభాగాలకు చెందిన పోలీస్ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

